# సత్యవాక్కు

[redacted]

సంపుటి - 41 జూన్ - 2020 సంచిక - 11

[redacted]

## క్రైస్తవ మాసపత్రిక

[redacted]

సంవత్సర సభ్యత్వము రూ॥ 50/-

## టి.వి. ద్వారా క్రీస్తు సంఘముల సువార్త పరిచర్యలు

### సత్యవాణి

| | | |
|---|---|---|
| ఆదివారం సాయంత్రం | : | 6.00 గంటలకు శుభవార్త |
| బుధవారం సాయంత్రం | : | 6.30 గంటలకు రక్షణ |
| గురువారం మధ్యాహ్నం | : | 2.30 గంటలకు రక్షణ |
| ప్రతిరోజు ఉదయం | : | 7.30 ని॥ కాంతి ఛానల్‌లో |
| ప్రతిరోజు మధ్యాహ్నం | : | 3.30 ని॥ కాంతి ఛానల్‌లో |
| ప్రతి శనివారం ఉదయం | : | 6.30 ని॥లకు ఆరాధన |
| ప్రసంగీకులు | : | జాషువా గూటం |
| | | రిక్కీ గూటం |
| | | రోనీ గూటం |

Youtube లో satyavanicoc.kkd లో

పై కార్యక్రమములను చూడండి

మీ బంధుమిత్రులను కూడా ప్రోత్సహించండి.

ఉచిత బైబిలు కోర్సు కొరకు మాకు ఈరోజే వ్రాయండి


**SATYA VANI**

P.O.BOX. 80, KAKINADA

PIN : 533004. Ph : 0884 - 2363722

98489 98547, www.satyavanicoc.com

# సత్యవాక్కు

పోస్టు బాక్స్ - 80, కాకినాడ

ఆంధ్రప్రదేశ్ - 533 001.

ఫోన్ : 0884-2363722, సెల్ : 98489 98547

ఎడిటర్ : జాషువా గూటం

క్రొత్త నిబంధన క్రైస్తవ పునరుద్ధరణ కొరకు

సంపుటి - 41 | జూన్ - 2020 | సంచిక -11


## సిలువ యొక్క ఆవశ్యకత

యేసుక్రీస్తు సిలువనెందుకు భరించవలసివచ్చెను ? దాని యొక్క శ్రమలను, శోధనలను యేసను యెందుకు మోయవలసి వచ్చెను? అను ఈ ప్రాముఖ్య ప్రశ్నలయొక్క జవాబు కేవలము మూడు అక్షరములు గల ఒక్క మాటలో యున్నది - పాపము! పాపము వలన సిలువ సంభవించెను. పాపమువలన సిలువ అవుసరమాయెను. మానవుని వలన పాపమును, పాపము వలన మరణమును సంభవించెను (రోమా 5:12). మానవుని దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనెను (యాకోబు 1:15). పాపము, మరణము వలన సిలువ ఆవిర్భవించెను. యేసు "మరణము యొక్క బలముగలవానిని అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాల మంతయు మరణ భయముచేత దాస్య మునకు లోబడిన వారిని విడిపించుట కును రక్తమాంసములలో పాలివాడా యెనని" హెబ్రీ 2:15లో వ్రాయబడి యున్నది.

"మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించు నట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందిరి" యని అపో. పేతురు వ్రాసెను (1పేతురు 2:24). ఏ భేదమును లేదు. అందరును పాపము చేసినవారే (రోమా 3:23). మన పాపములు, అంటే నా యొక్కయు నీయొక్కయు పాపముల వలన సిలువ అవుసరమాయెను. లేఖ నముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము చనిపోయెను. ఆయన పొందిన గాయముల చేత మనకు ఇప్పుడు స్వస్థత లేక రక్షణ దొరుకుచున్నది.

### పాపము యొక్క ఖచ్చితమైన ఉనికిని యేసుక్రీస్తు యొక్క సిలువ మనకు సాక్ష్యమిచ్చుచున్నది.

పాపము సాధారణస్థితిలో ఈ లోకములో యుండుట మాత్రమేగాక, అది వ్యక్తి గతముగా వయస్సు వచ్చిన ప్రతివాని జీవితములోను ఉన్నదని క్రీస్తు సిలువ చాటుచున్నది. అందరు పాపము చేసి నందువలన క్రీస్తు అందరికొరకు మృతి బొందెను, ఈ అందరిలో నేను నీవు కూడా యున్నామను సంగతిని మరచి పోవద్దు. "మనమందరము గొఱ్ఱెలవలె త్రోవతప్పిపోతిమి. మనలో ప్రతివాడు ను తన కిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మనయందరి దోషమును ఆయన మీద మోపెను" (యెషయా 53:6).

### పాపము ఒక రోగము

మన అంతరంగిక పురుషునికి పట్టిన కుష్ఠ రోగము పాపము: మానవ జాతి ఆరంభములోనే ఈ రోగము దానికి అంటుకొనెను. అందువలన మానవ జీవిత వాతావరణమంతయును ఈ భయంకర రోగముతో కలుషితము చేయబడెను. పాపమునకు అవుసర మగు చికిత్సను దేవుడే బయలు పరచవలసి వచ్చెను. యేసు ఈ లోక

ునకు వచ్చి తన పరిశుద్ధ రక్తమును
ందించు వరకుకూడ దేవుని ఆజ్ఞాను
ారముగా పశువులు వధింపబడెను,
లులు అర్పించబడెను. పాపియైన
ండు శుద్ధిచేయబడి జీవించునట్లు
ేసు తనంతటతానే తన ప్రాణమును
ట్టెను (యోహాను 10:1?). అయినను
[illegible] విరుగుడుగా
[illegible] అనే ఔషధమును దేవుడు మన
నుగ్రహించినను, పాపి ఈ ఔషధము
ం స్వీకరించని యెడల అతడు
ాగుపడనేరడు. మానవునికున్న
ోగము యొక్క గుణ లక్షణము బట్టి
ానిపై పనిచేయు సరియైన మందును
ుకొనుట అత్యవసరము. ఈ
ందర్భములో పాపపు రోగముకు
రియైన మందు యేసుక్రీస్తే.

అబద్ధికుడును, అబద్ధమునకు
నకుడునైన అపవాది చేసిన బోధను
ని విశ్వసించి దానికి లోబడినందున
ానవుడు పాపములో బడెను
యోహాను 8:44; ఆది 3:1-8).

అయితే మానవుడు చేసిన ఈ గొప్ప పొరబాటు నుండి అతడు సరిపడవలె నంటే. అతని ఆత్మకు పట్టిన ఈ చీడ పురుగు నుండి విడుదల పొందవలెనంటే ఒకే ఒక్క నిరీక్షణ యున్నది. అతడు సత్యవంతుడును, సత్యస్వరూపియైన యేసు బోధనువిని విశ్వసించి దానికి లోబడవలెను. యేసును గూర్చిన సత్యము ఆయన అపొస్తులులవలన లోకమందంతటా ప్రకటింపబడెను. ఆయన చేసిన నిబంధనలలో వ్రాయబడెను; అది ఈనాడుకూడా ఆయన సువార్తికులచే ప్రకటింపబడుచున్నది. పాపమువలన సిలువ అవసరమాయెను. సిలువవలన పాపము అంతమగును. నీవు సిలువ యొక్క శక్తిని ఆశ్రయించుము. పాపము నుండి విడుదల పొందుము.

## స్వార్థత్వమే పాపము

క్రీస్తు సిలువ పరిపూర్ణ [illegible] నకు ఒకే ఒక్క మాదిరిగా మాత్రమే గాక, పాపము యొక్క స [illegible]

స్వార్ధత్వము అని బోధించుచున్నది. పాపము యొక్క ప్రముఖ సూత్రము యేమిటి? దురాశయని కొందరు జవాబిత్తురు. అది మానవుని శారీరక తత్వము వలన తప్పక అగుపడు గుణమని వారు జవాబిత్తురు. అయితే మానవుడు నైతిజ్ఞుడు. అందువలన అట్టి శరీర తత్వములకు లొంగిపోవు అవుసరము లేనివాడు. గనుక అతడు శరీరాశలకు లొంగిపోవ నిశ్చయించు కొని నందుననే అతడు లొంగిపోవును. మానవుని అసంపూర్ణస్థితి వలన మానవుడు తప్పక పాపములో పడునని మరికొందరు చెప్పుదురు. పాపము ఒక బంగారపు పండువలె మానవుని కగు పడుననియు దానివలన అతడు పాపములో పడుననియు వారు భావింతురు. ప్రతివాడు శోధనలను ఈలోకములో ఎదుర్కొనుచునే యున్నాడు.

**అయితే శోధింప బడుట పాపముకాదు. శోధనకు లొంగిపోవుట పాపము.**

పాపము ఒక బంగార
పండువలె మాత్రము కాదు.
పండులో నీ ఆత్మను తినివేయు ఒ
గొప్ప చీడపురుగు ఉన్నదని గ్రహించ
కొనుము.

పాపమును గూర్చి లోకుల
ఎన్ని సాకులు చెప్పినను, దాని యొక
ప్రధమ సూత్రము స్వార్ధత్వమని
మాత్రము గ్రహించుకొనుము. దేవుని
బదులు అహంనే కోరుకొనుట పాపమ
నకు మూలకారణము. యేస
ప్రభువును అపవాది శోధించినప్పుడు
ఆశోధన లన్నియును అహమున
ఉద్దేశించి చేసినవే. మొదటిది ఆత్మ
సంతృప్తికొరకు ఉద్దేశించిన శోధన
రాళ్ళను రొట్టెలుగా చేసికొని ఆకలి
తీర్చుకో అన్నది. రెండవది అహంకా
రము నుద్దేశించినది-సిలువతో కాకుండ
అద్భుతరీతిగా తన్ను తాన
కనబరచుకొన వలెననునది. మూడవది
గొప్పతనము నుద్దేశించునది. ఈలోక
రాజ్యములన్నియు ఆయన కిచ్చెదనను

నది. అయితే ఈ శోధకుని జయించుటకు యేసుప్రభువు ఒకే ఒక్క ఆయుధమును వినియోగించెను. ఆయన దేవుని వాక్యమును వినియోగించెను. మనముకూడ దేవుని వాక్యమును వినియోగించిన యెడల శోధనను జయించగలము. దేవుని చిత్తముకు బదులు స్వేచ్ఛను జరిగించుట పాపము.

లేఖనములు సూచించు మరియొక సంగతి యేమంటే పాపము హృదయాలోచనలను బట్టి, కోరికలను బట్టి యుండును. ఒకని హత్యచేయుటకు ఆలోచించిన యెడల లేక ఉద్దేశించిన యెడల అది హత్య గావించినట్లే యగును. ఒక స్త్రీని హృదయములో మోహించిన యెడల అది వ్యభిచారమే యగును. పాపమునకును నేరముకును గల గొప్ప వ్యత్యాసము ఒక్కడ మనకు కనబడుచున్నది. జరిగించిన క్రియను బట్టి మాత్రమే నేరము స్థిరపరచబడును. పాపము దాచబడి యుండ వచ్చును. గాని నేరము మాత్రము బాహ్యముగా క్రియలో కనబడును. దేవుని ఆజ్ఞను అతిక్రమించుట పాపము అని మనము లేఖనములలోని సత్యమును గమనించవలెను. నేరము కాని పాపముండవచ్చును గాని నేరము వెనుక పాపము లేకపోవుట అసాధ్యము. పాపముచేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము అని భక్తుడైన యోహాను వ్రాసెను (1యోహాను 3:4). గనుక పాపము మానవుని లోపల ఆరంభమగును. స్వార్ధంలో అది ఆరంభమగును. దేవుని , దేవుని మార్గమును ఎన్నుకొనుటకు బదులు స్వార్ధమును, స్వేచ్ఛను ఎన్నుకొనుటలో పాపము ఆరంభమగును.

**పాపముకున్న ఒకే ఒక్క విరుగుడు యేసుక్రీస్తు యొక్క రక్తమని క్రీస్తు సిలువ సాక్ష్యమిచ్చుచున్నది.**

క్రీస్తు యొక్క రక్తమును బట్టి మాత్రమే ఇప్పుడు మనము నీతిమంతులముగా తీర్చబడే అవకాశమున్నది. అట్లు తీర్చబడవలెనన్న

దానికి విశ్వాసము ఆధారమై యుండ వలెను. "కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుందము" అని రోమా 5:1లో వ్రాయబడి యున్నది. క్రీస్తు యొక్క రక్తము పాపము నకు విరుగుడు. దానిని సువార్త ద్వారా మనము స్వీకరించవలెను. సువార్తను విని, విశ్వసించి విధేయత చూపుట ద్వారా క్రీస్తు రక్తము మనలను పవిత్రు లనుగా చేయును. (రోమా 1:16; 1కొరింథి 1:21, గలతీ 3:2, యాకోబు 2:14-26).

పాపము యొక్క ఉనికి యధార్థము. పాపము లేదనుట క్రీస్తు సిలువ లేదనుటయే. పాపమును మనము జయించవలెనని దేవుడు కోరుచున్నారు. అయితే మన స్వ శక్తిపై ఆధారపడి పాపమును జయించ వలెనని దేవుడు కోరుటలేదు, మనకు మనమే పాపమును జయించుట అసాధ్యమని ఆయన ఎరుగును. అందు వలననే పాపమునకు విరుగుడును ఆయన మనకు దయచేసెను. "ఇదిగో లోక పాపము లను మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల" (యోహాను 1:29). క్రీస్తే ఆ విరుగుడు. ఆయన ద్వారా మనము సమస్తమును చేయగలము (ఫిలిప్పీ 4:13).

పాపము వలన సిలువ అవుసర మాయెను. పాపము వలననే సిలువను గూర్చిన వర్తమానము రాత్రింబగళ్లు చాటించుట అవసర మాయెను. సిలువ ను గూర్చిన వార్త, నశించుచున్న వారికి వెర్రితనముగాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి (1 కొరింథీ 1:18). క్రీస్తు సిలువ నాశ్రయించుము. క్రీస్తు ఆజ్ఞలకు లోబడుము. పాపము నుండి విముక్తు డవు కమ్ము.

# క్రైస్తవుడు దశమ భాగము

**లేఖన భాగము : 2 కొరింథీ 9:6**

**పరిచయం :**

1. ఈ మధ్య కాలములో ఫేస్ బుక్‌లో నాతో ఒకరు సంభాషించారు.

2. నేడు క్రైస్తవులు దశమ భాగము ఇవ్వమని ఎక్కడ వుంది అని అడిగినందుకు, దశమ భాగము ఇవ్వ కూడదు అని ఎక్కడ వుందో చెప్ప మన్నారు. దానికి కొందరు లైకులు కూడ చేసారు.

3. ఈ క్రైస్తవ్య కాలములో దేవునికి ఇచ్చుట విషయములో దేవుడు ఏ నియమమును నియమించెనో తెలుసు కోవడం అవసరము.

4. ఈ ప్రసంగములో ఈ విషయము లను పరిశీలించుదాము :

ఎ. వారు చేసిన వాదన పరిశీలన.

బి. దశమ భాగము ఇవ్వమని దేవుడు క్రైస్తవులను ఆజ్ఞాపించడా లేదా?

సి. సంఘ కార్యక్రమములకు సొమ్ము ఎట్లాగ సమకూర్చాలి?

డి. దశమ భాగము ఇవ్వాలా వద్దా ?

**వాక్య పరిశీలన :**

I. వారు చేసిన వాదన (దశమ భాగము ఇవ్వకూడదు అని ఎక్కడవుందో) పరిశీలన

ఎ. మనము హోటల్‌కి వెళ్ళి దోశ ఆర్డర్ చేసాము అనుకోండి, "దోశ కావాలని" చెప్తామా? లేక "ఇడ్లి వద్దు, పూరి వద్దు, మసాల దోశ వద్దు..." అని మెనులో వున్న మిగతావి వద్దు అని చెప్తామా? లేదే!

బి. దేవుడు కూడ అంతే. ఆయనకు కావలసింది చెప్తారు అంతే. ఆయనకు అక్కర్లేని సంగతుతు చెప్పుకుంటూ పోతే బైబిల్ ఇంకా వ్రాస్తూనే వుందురు. ఈ విషయం అర్ధం చేసుకొనుటకు రెండు ఉదాహరణలు చూద్దాము.

1. ఉదా : నోవహు ఓడ కట్టమన్న దేవుడు, ఎలా చెయ్యాలో చెప్పాడు (ఆది. 6:14-16).

ఎ) "చితసారకపు మ్రానుతో నీ కొరకు ఓడను చేసికొనుము" (14వ వచనము).

1) చితసారకపు మ్రాను కావాలని చెప్పినపుడు మిగతా రకములైన మ్రానులను వాడొద్దు అని చెప్ప నవసరము లేదు.

2) నోవహు ఇంక వేరొక మ్రాను ఉపయోగించి వుంటే ఆ ఓడ మునిగి పోయేది.

బి) "నీవు దాని చేయవలసిన విధమిది; ఆ ఓడ మూడువందల మూరల పొడుగును ఏబది మూరల వెడల్పును ముప్పది మూరల యెత్తును గలదై యుండ వలెను" (15 వచనము).

1) "ఆ ఓడ మూడువందల మూరల పొడుగును" వుండవలె నని దేవుడు నిర్ణయించారు. నోవహు దేవుడు చెప్పిన దానికన్న ఎక్కువ పొడుగు ను గాని తక్కువ గాని చేస్తే ఆ ఓడ మునిగిపోయేది.

2) "ఏబది మూరల వెడల్పును" వుండవలెనని దేవుడు నిర్ణయించారు. నోవహు దేవుడు చెప్పిన దానికన్న ఎక్కువ వెడల్పుగాని తక్కువ వెడల్పుగాని చేస్తే ఆ ఓడ మునిగిపోయేది.

సి.) "ముప్పది మూరల యెత్తును" వుండవలెనని దేవుడు నిర్ణయించారు. నోవహు దేవుడు చెప్పిన దానికన్న ఎక్కువ యెత్తును గాని తక్కువ గాని చేస్తే ఆ ఓడ మునిగి పోయేది.

డి.) నోవహు అట్లు చేసెను; దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము యథావత్తు చేసెను (22వ వచనము).

1) నోవహు దేవునితో వాదించలేదు.

2) దేవుడు ఆజ్ఞాపించనవన్ని యావత్తు చేసాడు.

3.) అలా చెయ్యడం వలన తనను, తన కుటుంబమును కాపాడు కున్నాడు.

2. ఉదా : అహరోను కుమారులైన నాదాబు అబీహులు (లేవీ 10వ అధ్యాయం)

ఎ) "అహరోను కుమారులైన నాదాబు అబీహులు తమ తమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచి వాటి మీద ధూప ద్రవ్యమువేసి, యెహోవా తమ కాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి" తెచ్చి యున్నారు.

1) క్లియర్‌గా ఇక్కడ వారు "యెహోవా తమ కాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి" తెచ్చి యున్నారు.

2) ఇది దేవుని ఆజ్ఞకు విరుద్ధము.

బి) "యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను; వారు యెహోవా సన్నిధిని మృతి బొందిరి" (2వ వచనము).

1) దేవుడు వారిని శిక్షించారు.

2) "ఆజ్ఞాతిక్రమమే పాపము" (1 యోహాను 3:4).

3) "ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము" (రోమీయులకు 6:23).

## II. దశమభాగము ఇవ్వమని దేవుడు క్రైస్తవులను ఆజ్ఞాపించడా లేదా?

ఎ. కొత్త నిబంధన అంతటిలో ఎక్కడ కూడ లేదు.

1. అందుకే దశమ భాగము అడిగే వారు బైబిల్ రెఫెరెన్స్ చెప్పకుండ అన్ని చెబుతారు. అడిగే వారిని దూషిస్తారు.

2. "అట్టి వారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపునకే దాసులు" (రోమీ 16:18).

బి. దేవునికి ఇచ్చే విషయములో క్రొత్త నిబంధనలో చెప్పబడినది ఏమిటి?

1. "పరిశుద్ధుల కొరకైన చందా

విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. నేను వచ్చినపుడు చందా పోగు చేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లి న కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (1 కొరింథీ 16:1,2).

ఎ) గమనించండి పౌలు గలతీయు లకు కూడ ఇదే విషయము నియమించాడు.

బి) ఇప్పుడు కొరింథీ సంఘమునకు అదే సంగతి ఆజ్ఞాపించారు.

2. అక్కడ దశమ భాగమా లేదా కొంత సొమ్మా?

ఎ) కొంత సొమ్ము.

బి) దశమ భాగము దేవుడు కోరు కుంటే పౌలు అక్కడే చెప్పేవాడు.

III. మరి సంఘ కార్యక్రమములకు సొమ్ము ఎట్లాగ సమకూర్చాలి?

ఎ. సభ్యులు మనస్సు పూర్తిగ ఇచ్చిన వాటితోనే చెయ్యవలెను.

1. బోధకుడు బలవంతం చెయ్య కూడదు.

ఎ) డిమాండ్ చేసిన వాడు దేవుడు ఆజ్ఞాపించనిది ఆజ్ఞాపిస్తున్నాడు.

బి) డిమాండ్ చేసేవాళ్ళు అయ్యితే క్రీస్తే చేసేవారు. అపొస్తులుల చేసేవాళ్ళు.

2. సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించు కొనిన ప్రకారము ఇయ్యవలెను దేవుడు ఉత్సాహముగా ఇచ్చు వానిని ప్రేమించును" (2 కొరింథీ 9:7).

బి. మొదట శతాబ్ధపు క్రైస్తవులు వా 100% ఇచ్చారు (అపొ.4వ అ

1. "భూములైనను ఇండ్లయినను కలిగిన వారందరు వాటిని అవి అమ్మిన వాటి వెలతె అపొస్తులులు పాదముల యొ

పెట్టుచు వచ్చిరి" (అపొ. 4:34).

2. "కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంట కోయును అని యీ విషయమై చెప్పవచ్చును" (2 కొరింథీ 9:6).

IV. చివరగా ఏమిటి దశమ భాగము ఇవ్వాలా ? వద్దా?

ఎ. మీ హృదయములో నిశ్చయించుకొనిన యెడల – తప్పకుండ.

1. హృదయములో నిశ్చయించుకొనిన తర్వాత అందులో తక్కువ ఇయ్యకూడదు.

2. ఉదా. అపోస్తులుల కార్యములు 5:1–10.

బి. మీ హృదయములో 5% నిశ్చయించుకొనిన యెడల అది తప్పా?

1. కానే కాదు.

2. దేవుడు కొంత సొమ్ము అన్నాడు అది యెంత అనేది నిశ్చయించువది విశ్వాసి గాని బోధకుడు కాదు.

3. కాని, "కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును. సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంట కోయును అని యీ విషయమై చెప్ప వచ్చును" (2 కొరింథీ 9:6). ఈ వచనాన్ని జ్ఞాపకము పెట్టుకొని ఇవ్వండి.

ముగింపు :

1. వారు చేసిన వాదన పరిశీలన.
2. దశమ భాగము ఇవ్వమని దేవుడు క్రైస్తవులను ఆజ్ఞాపించాడా లేదా?
3. సంఘ కార్యక్రమములకు సొమ్ము ఎట్లాగ సమకూర్చాలి?
4. దశమ భాగము ఇవ్వాలా వద్దా?

– రోనీ గూటం

YOU TUBE లో
సత్యవాణి కార్యక్రమములను
24 గంటలు చూడండి
Satyavanicoc.kkd
అని క్లిక్ చేయండి

# ఆయన వాడుక చొప్పున

యేసు ప్రభువు ఈ లోకంలో యున్నప్పుడు ఆయన బాల్యదశలో జరిగిన ఒక సంఘటనను గూర్చి చదువగలము. అది లూకా 2:41-52లో వ్రాయబడి యున్నది. పాత నిబంధనలో దేవుడు ఇశ్రాయేలీయులను 'ఏటికి మూడుమారులు అనగా పొంగని రొట్టెల పండుగలలోను, వారముల పండుగలలోను, పర్ణశాలల పండుగలలోను నీ దేవుడైన యెహోవా ఏర్పరచుకొను స్థలమున నీ మగ వారందరును ఆయన సన్నిధిని కనబడ వలెనని" ఆజ్ఞాపించారు (ద్వితీ 16:16; నిర్గమ 23:15-17). గనుక ఏటికి మూడుసార్లు ఇశ్రాయేలీయులు యెరూషలేముకు వెళ్లుటకద్దు. గనుక యోసేపు మరియలు, ఎల్కానా పెనిన్నా, హన్నాలు, జెకర్యా ఎలీసబెతులు అట్లు వెళ్లేవాడుకగలవారై యుండిరి. అంతే గాక దేవుడైన యెహోవా, "నేను నీకు ఆజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉంచవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి నీ యింట కూర్చుండునప్పుడును, త్రోవను నడుచునప్పుడును, పండు కొనునప్పుడును, లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను; సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెనని" ఆజ్ఞాపించెను (ద్వితీ 6:7,8).

## తల్లిదండ్రుల మాదిరి

దేవుని ఆజ్ఞల చొప్పున యోసేపు మరియలు తమ బిడ్డలను పెంచిరి. సంవత్సరమునకు మూడు మార్లు యెరూషలేముకు వెళ్లుట వారికి నేర్పించిరి. తలిదండ్రులు పిల్లలకు మంచి మాదిరియై యున్నారు. మన ప్రార్థన జీవితం, ఆరాధన మొదలగు అలవాట్లు వారి అలవాట్లుగా యుండాలి. ప్రతి ఆదివారమున ప్రభువును ఆరాధించుటకు సంఘముగా కూడియుండాలని వారికి నేర్పించి యుండాలి (హెబ్రీ 10:24,25).

### ప్రార్థనలో వాడుక

తండ్రియైన దేవుడు అజ్ఞాపించిన రీతిగా యేసుప్రభువు సంవత్సరము నకు ముమ్మారు యెరూషలేము వెళ్లే వాడుక కలిగి యుండిరి. తండ్రియైన దేవునితో ప్రార్ధనలో సమయము గడుపుట ఆయన వాడుకయై యుండెను. బాప్తిస్మము పొంది ప్రార్ధన చేయు చుండగా ఆయన పరిశుద్ధాత్మను పొందెను (లూకా 3 :21). "ఆయన పెందలకడనే లేచి ఇంకా చీకటి యుండగానే బయలుదేరి అరణ్య ప్రదేశమునకు వెళ్లి అక్కడ ప్రార్ధన చేయుచుండెను" (మార్కు 1:35; లూకా 5:16).

యేసు వలె రాజైన దావీదు, దానియేలు కూడ ప్రార్ధన పరులే (కీర్తన 5:2,3; దానియేలు 6:10). యేసు తన శిష్యులను బేత్సయిదాకు ముందుగా పంపివేసి, ఆయన ప్రార్ధన చేయుటకు కొండకు వెళ్లెను" (మార్కు 6:45,46; మత్తయి 14:29) తన అపొస్తులులను గూర్చియు, క్రైస్తవులందరిని గూర్చియు యేసు చేసి ప్రార్ధన యోహాను 17వ అధ్యాయములో రికార్డు చేయబడి యున్నది. ఆయన సిలువ వేయబడక ముందు గెత్సెమనే వనములో రాత్రం తయు ప్రార్ధనలో గడిపెను (లూకా 22: 39). అబ్రాహాము కూడ ప్రతి సందర్భ ములోను దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించేవాడు, బలిపీఠము కట్టి దేవునికి దహన బలి అర్పించేవాడు.

### ఉపదేశించువాడుక

యేసు క్రీస్తు ఆది నుండియు దేవుడై యున్నారు (యెహాను 1:1). గాని మానవ శరీరముదాల్చి ఈ లోకం లో యున్నపుడు ప్రతి సబ్బాతునాడు సమాజమందిరమునకు పోయి దేవుని వాక్యమును ఉపదేశించుట ఆయన వాడుక అయ్యెను. తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. తన వాడుక చొప్పున విశ్రాంతి దినము నందు సమాజమందిరములోనికి వెళ్లి చదువుటకై నిలుచుండి గ్రంథమును

ఉపదేశించెను (లూకా 4:16). అపవాది యొక్క శోధను ఆయన లేఖనములనుపయోగించి జయించెను (మత్తయి 4:1-11). "మీరు చదువలేదా?" యని ఆయన ప్రజలను, శిష్యులను ప్రశ్నించేవారు.

## గ్రంధ పఠన వాడుక

దేవుడైన యెహోవా, యెహోషువా తో ఇట్లనెను : " ఈ ధర్మశాస్త్ర గ్రంధమును నీవు బోధింపక తప్పిపో కూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు" (యెహోషువ 1:8). ఇశ్రాయేలీయులను పాలించు ప్రతిరాజు ధర్మశాస్త్ర గ్రంధము ప్రతిని వ్రాయించుకొని తన యొద్ద ఉంచుకొనవలెను (ద్వితీయ 17:18). యెహోవా ధర్మశాస్త్రము నందు దివారాత్రము ధ్యానించి ఆనందించు వాడు ధన్యుడు (కీర్తన 1:2; 119:11). రాజైన యెహోషాపాతు దేవుని ధర్మశాస్త్రమును బోధించు నిమిత్తము లేవీయులను ఏర్పాటు చేసెను (2దినవృ 17:7; 2 రాజులు 23:2). శాస్త్రియగు ఎజ్రా దేవుని గ్రంధమును ఉదయము నుండి మధ్యాహ్నము వరకు చదువుచుండగా ప్రజలందరు నిలబడి ఆసక్తితో వినుచుండిరి (నెహెమ్యా 8:3). నేను వచ్చు వరకు చదువుటయందు ఆసక్తి నిలుపుకొనుమని అపొ.పౌలు తిమోతిని హెచ్చరించాడు (1తిమోతి 4:13; ప్రకటన 1:3). దేవుని వాక్యమును మీలో సమృద్ధిగా నివసింపనీయుడి యని అతడు కొలస్సలోయున్న సంఘమును హెచ్చరించాడు (కొలస్స 3:18).

"శరీర సంబంధమైన సాధకము కొంచెము మట్టుకే ప్రయోజనకరమగును గాని దైవభక్తి ఇప్పటి జీవ విషయములోను రాబోవు జీవ విషయములలోను వాగ్దానముతో కూడి యున్నందున అది అన్ని

విషయములలోను ప్రయోజనకరమగునని" పౌలు తిమోతికివ్రాసాడు (1 తిమో 4:7). యేసుప్రభువు వలె పౌలు కూడ సమాజ మందిరములలో బోధించు వాడుక గలవాడు (అపో.కా. 17:2).

యేసు వలెను, యోసేపు మరియల వలెను మనము నీతిని భక్తికి సాధకము చేసికోవాలి. ఈ లోకము కొరకు రాబోవులోకము కొరకు మనము మంచి అలవాట్లు నేర్చుకోవాలి, కలిగియుండాలి. మంచి అలవాట్లను సాధకము చేసికొనాలి. చెడు అలవాట్లు నేర్చుకొనడం సులభమే గాని సద్వర్తనను సాధకము చేసికొనాలి. యేసుక్రీస్తు వలె సదలవాట్లను మనందరం వాడుకగా చేసికొందాము.

– కబితా గూటం

## విశ్వాస భ్రష్టత్వమును గూర్చిన ప్రవచనములు

పునరుద్ధరణ యను మాట ఒకప్పుడుండి, ఇప్పుడుపాడైపోయిన దానిని పూర్వపుస్థితిలోనికి తీసికొని వచ్చుటను సూచించు చున్నది. పునరుద్ధరణ అనగా ఉన్నా దానిని పూర్తిగా తీసివేసి వేరొక దానిని యుంచుట కాదు గాని, దాని పూర్వపు స్థితిలోనికి తీసి కొని వచ్చుట జరుగును.

సంఘము ఎన్నడు విశ్వాస భ్రష్టత్వములోనికి పోలేదని కొందరు భావిస్తారు. గాని అపొస్తులులు అది సంభవించునని ముందుగానే చెప్పారు. ఏదైనా బోధగాని ఆచరణగాని దేవుడు ఉద్దేశించిన దానికి భిన్నముగా యుంటే, అది ఆదిమ నమూనా నుండి తొలగిపోయినట్లగును. ఉదాహరణకు పౌలు ఒకే సువార్త యున్నది గాని వేరొకటి లేదని బోధించాడు. యూదుల లో నుండి క్రైస్తవులైన కొందరిని గూర్చి అతడెరుగును. వారు తాను బోధించిన సువార్తను గాక వేరొక దానిని బోధించు చున్నట్లతడెరుగును (గలతీ 1:6,7).

"మేము మీకు ప్రకటించిన సువార్త గాక మరియొక సువార్తను మేమైనను, పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక. మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పు డును మరల చెప్పుచున్నాము; మీరంగీకరించిన సువార్తగాక మరియొకటి ఎవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక" (గలతీ 1:8,9).

పాతనిబంధనలో తొలగిపోయారు

ఇశ్రాయేలీయులలో కొన్ని తరములవారు తమ చుట్టుయున్న జనాంగముల వలె విగ్రహారాధనలోనికి ఎట్లు తొలగిపోయారో అట్లే క్రైస్తవులు మొదటి ఐదువందల సంవత్సరముల లోను ఈలోక సంబంధమైన దేవతార్చన చేయు అలవాట్లకు గురి అయ్యారు; వారి నమ్మకాలకు బానిసలయ్యారు. వారు దేవుని పవిత్రబోధ నుండి తొలగిపోయి అన్యజనాంగముల, అబద్ధ మతాచారములను అలవర్చుకొనిరి.

పురాతన కాలంలో యిర్మియా కాలమునాటి యూదులు అబద్ధములకు లోనైయ్యారు, దేవుని విసర్జించారు, వారి చుట్టూయున్న దేవుండ్లను వెంబడించారు. "నా జనులు రెండు నేరములు చేసియున్నారు; జీవ జలముల ఊటనైన నన్ను విడిచియున్నారు; తమ కొరకు తొట్లను అనగా బద్దలై నీళ్లు నిలవని తొట్లను తొలిపించుకొని యున్నారు" (యిర్మియా 2:13). "పురాతన మార్గములలో నిలిచిచూడుడి, పురాతన మార్గములను గూర్చి విచారించుడి, మేలు కలుగు మార్గమేదియని అడిగి అందులో నడుచుకొనుడి, అప్పుడు మీకు నెమ్మది కలుగును" అని దేవుడు వారికి చెప్పగా, మేము అందులో నడుచుకొనమని వారు చెప్పారు" (యిర్మియా 6:16). వారు తమకు అవమానము కలుగు మాటలను విశ్వసించారు.

"ఘోరమైన భయంకర కార్యములు దేశములో జరుగుచున్నవి. ప్రవక్తలు అబద్ధ ప్రవచనములు పలికెదరు, యాజకులు వారి పక్షమున ఏలుబడి చేసెదరు. ఈలాగుజరుగుట నా ప్రజలకు యిష్టము; దాని ఫలము నొందునప్పుడు మీరేమి చేయుదురు?" (యిర్మియా 5:30,31). యూదులు మోసపరచబడునట్లు తమ హృదయము లకకాశమిచ్చారు (యిర్మియా 17:9, 10). అబద్ధ ప్రవక్తలు దేవుని నామమునే ఉచ్చ రిస్తారు గాని ఆయన బోధను విసర్జిస్తారు. "ఒకడు తన హృదయ మూర్ఖత్వము చొప్పుననడువ గా వానితో మీకు కీడురాదని చెప్పుచు, యెహోవా ఆజ్ఞను బట్టి మాటలాడక తమకు తోచిన దర్శనమును బట్టి పలు కుదురు" (యిర్మియా 23:17). వారిట్లు అబద్ధములాడి నందున నెబుకద్నెజరు యెరూషలేమును నాశనము చేసాడు. విశ్వాస భ్రష్టులు, యాజకులు, ప్రవక్తలు యిర్మియా వారికి చెప్పినట్లు ఘోరముగా యాతన పడ్డారు. క్రీస్తు సంఘము విశ్వాస భ్రష్టత్వమునకు లోనుకాదనుకొనేవారు, ఇశ్రాయేలీయుల చరిత్రను గమనించాలి.

## అబద్ధ బోధకులు

అబద్ధబోధ వలన తన శిష్యులను పాడు చేసే ప్రయత్నములు జరుగునని ప్రభువైన యేసు ఎరుగును. ఆయన ఇట్లు చెప్పారు : "అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి. వారు గొర్రెల చర్మము వేసికొని మీ యొద్దకు వత్తురు గాని వారు క్రూరమైన తోడేళ్ళు" (మత్తయి 7:15). మరొక సందర్భము లో యేసును వెంబడించిన కొందరు ఆయన బోధకు అభ్యంతరపడి ఆయనను విడిచి వెనుదిరిగారు (యోహాను 6:68).

ఎఫెసులోని సంఘపెద్దలను అపొ.పౌలు ప్రత్యేకముగా హెచ్చరించాడు. "నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించు నని నాకు తెలియును; వారు మందను కనికరిం పరు. మరియు శిష్యులను తమ వెంట

ఈడ్చుకొనిపోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలు దేరుదురు" (అపొ.కా. 20: 29,30).

మొదట విశ్వాసభ్రష్టత్వము సంభవించునని తదుపరి క్రీస్తు మరల వచ్చునని అపొ.పౌలు థెస్సలోనికయు లకు వ్రాసిన పత్రిక వలన కొందరు అభ్యంతరపడ్డారు, కదలింపబడ్డారు. వారు ప్రభువు రాకడ దినము వెంటనే సంభవించునని తలంచారు. వారి అభిప్రాయమును పౌలు సరిదిద్దుచు ఇట్లు వ్రాసాడు : "మొదట భ్రష్టత్వము సంభవించి నాశనపాత్రుడగు పాప పురుషుడు బయలు పడితేనే గాని ఆ దినము రాదు. ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో దానినంతటిని ఎదిరించుచు, దాని కంతటికి పైగా వాడు తన్ను తానే హెచ్చించుకొనును. తాను దేవుడునని తన్ను తానుకను పరచుకొనుచు, దేవుని ఆలయములో కూర్చుండును గనుక ఏవిధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచ నీయకుడి" (2థెస్స 2:3-4).

అప్పటికే "ధర్మ విరోధ సంబంధమైన మర్మము" పనిచేయుచున్నదని పౌలు విపులీకరించాడు. ఈ ధర్మ విరోధియెవడైనను మోసపరచు తన కార్యములు సాతానుసంబంధమైనవని గ్రహించాలి.

ఈ మనుష్యుని యొక్క మోస పూరిత కార్యములయందు నమ్మిక యుంచువారు అతనితో కూడ నశింతురు. ప్రభువైన యేసు తన నోటి ఊపిరిచేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశము చేత నాశనము చేయును" (2థెస్స 2:8,9). " నశించు చున్నవారు తాము రక్షింపబడుటకై సత్య విషయమైన ప్రేమను అవలంబింపక పోయిరి గనుక వాని రాక అబద్ధవిష యమైన సమస్త బలముతోను నానా విధములైన సూచకక్రియలతోను మహాత్కార్యములతోను దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను నశించుచున్న వారిలో సాతాను కనుబరచు బలమును అనుసరించి యుండును. అందుచేత సత్యమును

నమ్మక దుర్నీతియందు అభిలాష గలవారు అందరు శిక్షావిధి పొందుటకై అబద్ధమును నమ్మునట్లు మోసము చేయు శక్తిని దేవుడు వారికి పంపు చున్నాడు (2 థెస్స 2:9-12).

## అబద్ధమును నమ్మేవారు

ప్రతి యుగములోను సత్యమును ప్రేమించనొల్లని వారు అబద్ధమును నమ్ముదురు మరియు వారిని సంతోషపెట్టు అబద్ధమునే వెంబడిస్తారు. క్రైస్తవులమనుకొనేవారు ప్రభువా ప్రభువా అని ఆయనను పిలిచినను పరలోకమందలి తండ్రి చిత్తమును నెరవేర్చువానినే ఆయన అంగీకరించును (మత్తయి 7:21,22).

అనేకులు సత్యము నుండి తొలగిపోవుదురని అపొ.పౌలు తిమోతి ని హెచ్చరించాడు. "అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేష ధారణ వలన మోసపరచు ఆత్మల యందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధి కులు వాత వేయబడిన మనస్సాక్షి గల వారై వివాహమును నిషేధించుచు సత్య విషయమైన అనుభవ జ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనునిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్ని టిని తినుట మానవలెనని చెప్పు చుందురు" (1 తిమో 4:1-3).

అబద్ధములు, అబద్ధ బోధలు, మోసపూరిత సిద్ధాంతములు విశ్వాసు లను సత్యము నుండి తొలగిపోవునట్లు చేయును. ఈ అబద్ధ బోధకులు స్వార్థ పరులు, సత్యవిరోధులు. "జనులు హిత బోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధపలకు తమ కొరకు పోగు చేసికొని సత్యమునకు చెవినియ్యక కల్పన కథలవైపు తిరుగు కాలము వచ్చును" అని పౌలు ముందు గానే హెచ్చరించాడు (2 తిమో 4:3,4).

అపో. పేతురు కూడ ఇట్లు వ్రాసాడు : "మరియు అబద్ధప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు. వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు నాశన కరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధింతురు. వారు అధిక లోభులై కల్పనా వాక్యములను చెప్పుచు మీ వలన లాభము సంపాదించు కొందురు" (2 పేతురు 2:1-3).

అపొస్తులులందరు మరణించిన తరువాత వివిధములైన అబద్ధబోధలు, ఆచారములు సంఘములోనికి అబద్ధ బోధకులు ప్రవేశపెట్టిరి. అవి బైబిలులో కనబడని దిగువ సంగతులలో కొన్ని : పరిశుద్ధజలము (క్రీ.శ.113), లెంట్ (క్రీ.శ.140) యజ్ఞము (క్రీ.శ.157), శిశుబాప్తిస్మము (క్రీ.శ. 185), చిలకరింపు (క్రీ.శ.250), మాస్ అనబడే యాగము (క్రీ.శ.370), బోధకుల బ్రహ్మచర్యము (క్రీ.శ.425), స్వామి దగ్గర పాపముల ఒప్పుకోలు (క్రీ.శ. 500), పోపు (క్రీ.శ.606), వాద్య సంగీతము (10వ శతాబ్దము) మొదలగునవి. మానవ కల్పిత ప్రమాణ పుస్తకములు, పారంపర్యా చారములు, ఆజ్ఞలు లేఖనముల వలె అధికార పూరిత మాయెను. వాటివలన గ్రుడి వారు గ్రుడ్డి వారిని నడిపించు చున్నట్లాయెను. అందువలననే "పరలోక మందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్కయు పెల్లగింప బడునని" యేసు చెప్పారు (మత్తయి 15:13). మానవ కల్పిత సిద్ధాంతములననురిస్తు దేవుని కృపకు మనము పాత్రులము కాజాలము.

– ఫిలోసేండర్స్

సత్యవాణి రేడియో
కార్యక్రమములను ఇంటర్నెట్‌లో
వినండి దిగువ లింకును క్లిక్
చేయండి

http/radio.truthfm.800/telugu

# సంక్షిప్త వార్తలు

2020 ఏప్రియల్ మే నెలలలో కరోనా కోవిడ్-19 అనే వైరస్ వలన ప్రపంచమంతయు లాక్‌డౌన్‌లో బంధింపబడి యుండెను. ఆయా సువార్త కూటముల కొరకు, సంఘమంతయు ఒకేచోట ఆరాధించుటయు, కూడుకొనుటయు నిషేధింపబడినందున ప్రతి స్థానిక సంఘసభ్యులు తమ తమ యిండ్లలోనే దేవుని ఆరాధించేవారు. సత్యవాణి క్రీస్తు సంఘ ఆవరణములో నయితే 30-40 మందితో ప్రతి ఆదివారం ఉదయాన్నే ఆరాధన జరిగేది. గాని స్థానిక సంఘసభ్యులు అనేకులు తమ తమ గృహాల్లోనే ఆరాధించేవారు. ముఖ్యముగా ప్రభురాత్రి భోజనమును జరిగించేవారు.

2020 ఏప్రియల్, మే నెలలో రిక్కీ గూటం గారు లాక్‌డౌన్ వలన గృహాల్లోనే బంధింపబడి జీవనోపాధిని కోల్పోయిన వందలాది పేదగృహాలకు మధ్యాహ్న భోజనము, ఉచిత రేషన్ పేకెట్లు సరఫరా చేసారు.

2020 మే నెల మొదటి వారంలో స్థానిక ఎమ్.ఎల్.ఎ. చంద్రశేఖర్ రెడ్డి గారిని పిలిచి కాకినాడ పరిసరప్రాంతములలో యున్న సువార్తికులనేకులకు రేషన్‌పేకెట్లు ఎమ్.ఎల్.ఎ. గారి చేతుల ద్వారా అందించారు. తదుపరి మరియొక సారి పోలీసులను, హోంగార్డులను పిలిచి వారికిని ఈ రేషన్ పేకెట్లు అంద జేసారు. అందరు రిక్కీగారికి, క్రీస్తుసంఘమునకు వందనములు తెలియజేసారు. అంతేగాక కాకినాడ పట్టణ ఎమ్.పి. శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్ గారి చేతుల మీదుగా వందలాది కుటుంబములకు ఉచిత రేషన్ పేకెట్లు అందజేసారు. అనేక మందికి శానిటైజర్లు, వాటర్ బాటిల్స్, మాస్కులు రిక్కీ గారు అందజేసారు. కాకినాడ జనరల్ ఆసుపత్రిలోని డాక్టర్లకు మాస్కులు, శానిటైజర్లు మరియు పి.పి.ఇ. కిట్స్ రిక్కీగూటం గారు అందజేసారు.

2020 మార్చిలో సత్యవాణి స్కూల్ ఆఫ్ ఎవాంజిలిజమ్ రోనీగూటం గారి ద్వారా ప్రారంభించబడెను. కరోనాకోవిడ్-19 వలన స్థానిక విద్యార్థులనే చేర్చుకొనుట జరిగినది. మధ్యలో లాక్‌డౌన్ వలన ఒకరిద్దరు హాజరు

కాలేకపోయినను మిగతావారితో స్కూల్ ఘనముగా నిర్వహించబడెను. వారిలో ఇద్దరు క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిరి. 2020 మే 29వ తేదీన స్కూల్ ఆఫ్ ఎవాంజిలిజమ్ మొదటి గ్రాడ్యుయేషన్ జరిగెను. ఆ సందర్భముగా రిక్కీ గూటం గారు చక్కటి వాక్యపరిచర్య చేసిరి. జాషువా గూటం గారు సర్టిఫికేట్లనంద జేసిరి. స్కూల్ డైరక్టర్ రోనీగూటం గారు కొన్ని హెచ్చరికలనిస్తు భవిష్యత్ ప్రణాళికలనావిష్కరించిరి. వందన సమర్పణ చేసిరి.

సత్యవాణి స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ (ఎలాంజిలిజమ్)లో చేరదలచిన వారు దరఖాస్తు కొరకు వెంటనే సత్యవాణి ఆఫీసుకు ఫోన్ చేసి వివరములు తెలిసి కొనవలెను. లేదా డైరక్టర్ రోనీ గూటం గారిని సంప్రదించవలెను. లాక్‌డౌన్ ఎత్తి వేయబడగానే పలు ప్రాంతముల విద్యార్థులు చేర్చుకొనబడుదురు.

**RNI Regd. No. 69973/98**
**Postal Regd. No. AP/KD-02/2018-2020**

**సత్యవాక్కు,**
**పోస్టు బాక్స్ - 80**
**కాకినాడ - 533 001**
**ఆంధ్రప్రదేశ్.**

**ప్రచురణ తేదీ ప్రతీ నెల 9వ తేదీ**
**పోస్టు చేయు తేది ప్రతీ నెలా 15వ తేదీ**

[redacted]

[redacted]

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004